
పీవో, ఏపీవోలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఆర్వో ఎస్ రాజు


ఎన్నికల శిక్షణ సామగ్రిని కళాశాలకు తరలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

# ఎన్నికల నియమాలను తప్పక పాటించాలి

- హుజూరాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు
- ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 31: ఎన్నికల సంఘం రూపొందించిన నియమ నిబంధనలు అధికారులు తూచా తప్పక పాటించాలని హుజూరాబాద్ శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎస్ రాజు ఆదేశించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ బూత్‌లలో ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూడడం పీవోల బాధ్యతని, వారికి సహకరిస్తూ మిగతా ఉద్యోగులను చూడాల్సిన బాధ్యత ఏపీవోలదని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఎన్నికల సంఘం రూపొందించిన నియమ, నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. పోలింగ్ సమయంలో బూత్‌లలోకి ఎవరిని అనుమతించాలి, ఎవరిని అనుమతించకూడదు అనే విషయాలు ఎన్నికల సంఘం స్పష్టం చేసిందని, దాని ప్రకారమే ప్రిసైడింగ్ ఆఫీసర్లు నడుచుకోవాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు 366 మందికి గాను 345 మంది హాజరైనట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, హుజూరాబాద్ తహసీల్దార్ కే విజయకుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సీహెచ్ జనార్దన్‌రావు, మున్సిపల్ కమిషనర్ ఎస్ సమ్మయ్య, మాస్టర్ ట్రైనర్లు టీ మాధవరావు, కొండ సత్యం, తిరుపతి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్నికల శిక్షణ సామగ్రి చేరవేత

హుజూరాబాద్‌టౌన్, అక్టోబర్ 31: త్వరలో జరుగబోయే శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సిబ్బందికి ఇవ్వాల్సిన ఎన్నికల శిక్షణ సామగ్రి మంగళవారం హుజూరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చేరినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్ బీ విజయకుమార్ తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం పీవో, ఏపీవోలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభం కాగా, వారికి శిక్షణ ఇవ్వడం కోసం మోడల్ వీవీ ప్యాట్‌లు, వివిధ శిక్షణ సామగ్రి జిల్లా కేంద్రం నుంచి వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్, మోడల్ కోడ్ ఆఫీసర్ ఎస్ సమ్మయ్య, ఎంఈవో నరసింహారెడ్డి, కిషన్‌రావు, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మండలి విప్ పరామర్శ


వీణవంకలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

వీణవంక, అక్టోబర్ 31: మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబాలను మండలి విప్, బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి పరామర్శించారు. మంగళవారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి 70 కుటుంబాలను వారి ఇండ్లకు వెళ్లి పరామర్శించి, భరోసా కల్పించారు. ఎవరూ అధైర్యపడొద్దని, బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. ఎవరు ఆపదలో ఉన్నా పెద్ద కొడుకులా కష్టసుఖాల్లో తాను తోడుగా ఉంటానని తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ నీల కుమారస్వామి, వైస్‌ఎంపీపీ రాయిశెట్టి లత-శ్రీనివాస్, ఉపసర్పంచ్ వోరెం భానుచందర్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు తాళ్లపెల్లి మహేందర్‌గౌడ్, వార్డు సభ్యులు నీల మొండయ్య, గొడుగు రాజు, భిక్షపతి, నాయకులు వోరెం క్రాంతి, వోరెం రవీందర్, మధు, ఎండీ యాసిన్, దాసారపు శంకర్, వోరెం శ్రీనివాస్, వోరెం సాగర్, దాసారపు రాజు, రాజేంద్రప్రసాద్, కొమురయ్య, రాయిశెట్టి సంపత్, దాసారపు కృష్ణచైతన్య, గెల్లు మల్లయ్య, తిరుపతి, దామోదర్, మహేశ్, మోటం రాజు, తదితరులున్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌కు శుభాకాంక్షల వెల్లువ


జన్మదిన కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్ రాధిక

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 31: హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, బల్దియా ఉద్యోగులు, పాలకవర్గ సభ్యుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంగళవారం పట్టణంలోని బీఆర్ఎస్, పురపాలక సంఘం కార్యాలయాలు, తదితర చోట్ల ఆర్యవైశ్య, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో ఆమె జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాధిక కేక్ కట్ చేశారు. వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఆర్యవైశ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలో నగదు పట్టివేత


పట్టుకున్న డబ్బులు చూపిస్తున్న ఏసీపీ, సీఐ

హుజూరాబాద్ రూరల్, అక్టోబర్ 31: మండలంలోని పరకాల క్రాస్ రోడ్డులోని చెక్ పోస్టు వద్ద మంగళవారం వాహన తనిఖీలో ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదు పట్టుకున్నట్లు ఏసీపీ జీవన్‌రెడ్డి, టౌన్ సీఐ బొల్లం రమేశ్ తెలిపారు. మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి రూ.5 లక్షలు, అలాగే కేసముద్రం గ్రామానికి వీరన్న రూ.లక్షా 89వేల 5వందలు తీసుకువెళ్తుండగా పట్టుకొని, ఎస్ఎస్‌టీ టీం సీజ్ చేసి జిల్లా ఎలక్షన్ గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు చెప్పారు.

## ‘కారు గుర్తుకే ఓటేయండి’


సిర్సపల్లి గ్రామంలో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

హుజూరాబాద్ రూరల్, అక్టోబర్ 31: మండలంలోని సిర్సపల్లి గ్రామంలో మంగళవారం సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చేపట్టిన పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల సువర్ణాల సునీయం- విజయ్‌కుమార్, ఉపసర్పంచ్ తక్కళ్లపల్లి వెంకట్రావు, ఎంపీటీసీ మన్యాల రాధమ్మ, గ్రామాధ్యక్షుడు మాసాడి రవీందర్‌రావు, కార్యదర్శి ఎడ్ల భిక్షపతి, యూత్ కమిటీ మండల సభ్యులు ఆకునూరి నవీన్, ఆకునూరి మధు, సోషల్ మీడియా గ్రామ ఇన్‌చార్జి వీరమనేని నిఖిల్ రావు, నాయకులు తూముల రామారావు, రమేశ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం


సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు, గ్రంథ పాఠకులు

హుజూరాబాద్ టౌన్, అక్టోబర్ 31: హుజూరాబాద్ పట్టణంలోని గ్రంథాలయంలో మంగళవారం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని గ్రంథ పాఠకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవోలు రాంపల్లి రాజయ్య, ఇలాసాగరం వీరస్వామి, రిటైర్డ్ హౌసింగ్ బోర్డ్ ఏఈ సయ్యద్ మున్నీరుద్దీన్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఇనుగాల సూర్యనారాయణ, గంగిశెట్టి జగదీశ్వర్, కోయల్‌కార్ దుర్గాజి, తిరునగరి రమేశ్, బొరగాల రాజయ్య, పాఠకులు రామ్‌రెడ్డి, శేఖరయ్య, రంగయ్య, ప్రవీణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరి బైండోవర్

ఇల్లందకుంట, అక్టోబర్ 31: మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన అంగిడి పరమేశ్, తిరుమల కలిసి గుడుంబా తయారు చేస్తుడడంతో వారిని తహసీల్దార్ రాణి ఎదుట బైండోవర్ చేసినటుల ఎక్సైజ్ ఎస్ఐ రమాదేవి మంగళవారం తెలిపారు. ఇక్కడ ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

## ‘గండ్రపల్లి’లో చోరీ

జమ్మికుంట, అక్టోబర్ 31: మండలంలోని గండ్రపల్లి గ్రామంలో రావుల శ్రీకాంత్ ఇంట్లో చోరీ జరిగింది. ఎస్ఐ రాజేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాంత్ మూడు రోజుల క్రితం తన కుటుంబ సభ్యులతో హనుమకొండకు వెళ్లాడు. మంగళవారం వచ్చాడు. తాళం పగుల గొట్టి ఉండడంతో ఇంట్లో దొంగతనం జరిగిందని గుర్తించాడు. మూడు తులాల బంగారం, పది తులాల వెండి, రూ.12వేల నగదు అపహరణకు గురయ్యాయి. శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చెప్పారు.

# పెరిగిన పత్తి ధర

- జమ్మికుంట మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ.7320


కొనుగోళ్లను పరిశీలిస్తున్న మార్కెట్ కార్యదర్శి జీ రెడ్డినాయక్

జమ్మికుంట, అక్టోబర్ 31: జమ్మికుంట కాటన్ మార్కెట్‌లో పత్తి ధరలు పెరుగుతూ పోతున్నాయి. కొద్ది రోజులుగా క్వింటాల్‌కు రూ.7వేల లోపు ధర పలుకగా, మంగళవారం క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.7320కి చేరింది. కాటన్ మార్కెట్‌కు పాత పత్తి వాహనాల్లో(విడి పత్తి) 179 క్వింటాల్స్ వచ్చింది. క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.7320, మోడల్ ధర రూ.7250, కనిష్ఠ ధర రూ.7వేలతో కొనుగోళ్లు జరిగాయి. అలాగే కొత్త పత్తి 882 క్వింటాల్స్ మార్కెట్‌కు రాగా, గరిష్ఠ ధర రూ.7200, మోడల్ ధర రూ.7100, కనిష్ఠ ధర రూ.6800 పలికింది. విడిగా కొత్త పత్తి 1061 క్వింటాల్స్ రాగా, గరిష్ఠ ధర రూ.6900, మోడల్ ధర రూ.6700, కనిష్ఠ ధర రూ.6వేలతో వ్యాపారులు కొనుగోలు చేశారు. కొనుగోళ్లను మార్కెట్ కార్యదర్శి జీ రెడ్డి నాయక్ పర్యవేక్షించారు. ఇక్కడ మార్కెట్ అధికారులు యాకయ్య, లక్ష్మణ్, బాబా, ఖరీదుదారులు, అడ్తిదారులు, గుమస్తాలు, హమాలీలు, రైతులు, సిబ్బంది ఉన్నారు.

## ‘ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయనీయం’

సైదాపూర్, అక్టోబర్ 31: మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయనీయమని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు, సర్పంచ్ చంద శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయనపై దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు బుధవారం మండలకేంద్రంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.